జై శ్రీమన్నారాయణ



# శుభాహ్వానం



## శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారి



# తిరునక్షత్ర మహోత్సవం

**7.11.2018 నుండి 11.11.2018**

**వేదిక : జీవా ప్రాంగణం, శంషాబాద్**

జై శ్రీమన్నారాయణ!

**కాశ్యపాన్వయ సంజాతం నారాయణ పదాశ్రితమ్ ।**
**శ్రీమన్నారాయణం వన్దే యతీశ్వరశ్రియా జుషమ్ ॥**

ప్రియ భగవద్బంధువులారా!

భూమి సస్యశ్యామలం కావాలంటే మంచి వానలు కావాలి. వానలు రావాలంటే దట్టమైన నల్లని మేఘాలు రావాలి. ఏమీ దాచుకోకుండా అంతా ఇచ్చేసి ఏమీ ఇవ్వలేకపోయానే అని వెలవెలబోతుంది మేఘం. అలానే సత్కార్యాలతో జ్ఞానాన్నిస్తూ లోకాన్ని ఉద్ధరించే మహనీయులు మేఘసదృశులు. మేఘమిచ్చే నీరు పంటలకాధారం. ఆచార్యులు ఇచ్చే జ్ఞాననీరము మన ఉనికికి ఆధారం. **'కారేయ్ కరుణ ఇరామానుశ!'** అంటూ పరమదయ కలిగిన మేఘముగ మన భగవద్ రామానుజులవారిని కీర్తించారు.

ఆ పరంపరలో సాగే ఆచార్య మేఘాలు ఈ లోకాన్ని అప్పటినుండీ తరింపచేస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం మనల్ని అనుగ్రహించే ఆచార్యమేఘం యావత్ప్రపంచసంపూజ్యచరణులు, అపరరామానుజులు '**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారు**'.

**శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామివారి** ఆశయాలను గత 38 సంవత్సరాలుగా '**మాధవసేవగా సర్వప్రాణిసేవ**', '**స్వీయఆరాధన – సర్వఆదరణ**' అనే సూత్రాలతో సాకారం చేస్తున్నారు. ఆధ్యాత్మిక భూమి ఆధారంగా సామాజిక సేవలను ప్రపంచవ్యాప్తంచేసిన మహనీయులు వీరు.

శ్రీశ్రీశ్రీ స్వామివారి తిరునక్షత్రాన్ని నవంబర్ 7,2018 న, జీవా ప్రాంగణంలో భగవద్బంధువులందరూ కలిసి జరుపుతున్నారు. ఈ సందర్భంగా జరిగే అందమైన వేడుకలలో మనందరం పాల్గొని ఆచార్యవందనాన్ని సమర్పిద్దాం. మీ అందరికీ ఇదే మా శుభస్వాగతం.

**వేదిక– జీవాప్రాంగణం**
**శ్రీరామనగరం.**

**జీయర్ ఇంటిగ్రేటెడ్ వేదిక్ అకాడమీ,**
**జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు,**
**శ్రీమదుభయవేదాన్తాచార్యపీఠం,**
**వికాసతరంగిణి, జీయర్ అనుబంధసంస్థలు**

# జీయర్ పురస్కార గ్రహీతృ పరిచయం

పురస్కారగ్రహీత - **బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి సీతారామచంద్రమూర్తి ఘనపాఠి**గారు,

జననం - 15.02.1966,

జననీజనకులు - **వేదతపస్వి, కాశీపండిత** బ్రహ్మశ్రీగుళ్ళపల్లి ఆంజనేయఘనపాఠీగారు, యజ్ఞమహాలక్ష్మీ చైనమ్మగార్లు.

అధ్యయనం - శ్రీ కృష్ణయజుర్వేద సలక్షణ ఘనాన్తం, వేదాంగాలు (షడంగాలు) సంపూర్ణ విద్యారణ్య వేదభాష్యం, సాహిత్యం, శాస్త్రప్రకరణ గ్రంథాలు, ప్రాతిశాఖ్యం, ప్రస్థానత్రయ శ్రీ శంకరభాష్యములు.

**బిరుదులు** - **'వేదవిద్యాలంకార', 'వేదవిద్యావాచస్పతి', 'ఆమ్నాయవిద్వన్మణి'** వంటి అనేక బిరుదాలు వీరిని వరించాయి.

ప్రస్తుతం వీరు రాజమహేంద్రవరంలో, దత్తాత్రేయవేదవిద్యా గురుకులాన్ని స్థాపించి ఎందరో యజుర్వేదపండితులను తయారు చేస్తున్నారు. వీరికి ఈ ఏడాది జీయర్ పురస్కారం సమర్పించడం ఆనందదాయకంగా భావిస్తోంది పురస్కారవితరణ సమితి.

## 1994 నుండి జీయర్ పురస్కారం అందుకున్న మహనీయులు

బ్రహ్మశ్రీ రేమేళ్ళ రేమెళ్ళ సూర్యప్రకాశశాస్త్రి - రాజమహేంద్రి

శ్రీ. ఉ.వే.ప్ర. అగ్నిహెూత్రం రామానుజ తాతాచార్యస్వామి,-కుంభకోణం

శ్రీ ఉ.వే.ప్ర. నావల్‌పాక్కం దేవనాథ తాతాచార్యస్వామి,- చెన్నై

బ్రహ్మశ్రీ సన్నిధానం లక్ష్మీనారాయణమూర్తి అవధాని,-ద్వారకాతిరుమల

బ్రహ్మశ్రీ శ్రీరామచంద్రత్ర్యంబకజోషి,- నాసిక్

శ్రీ ఉ.వే.ప్ర ఏ.యస్. వేంకటనాథన్ స్వామి,- మైసూర్

బ్రహ్మశ్రీ శ్రీరామమూర్తి అవధాని,- తిరుపతి

శ్రీ.ఉ.వే.ప్ర. కృష్ణరామానుజ తాతాచార్యస్వామి,- మైసూర్

బ్రహ్మశ్రీ కే. చంద్రశేఖరఘనపాఠీ,- తిరుపతి

బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి ఆంజనేయ ఘనపాఠీ,- ఇరగవరం

బ్రహ్మశ్రీ తంగిరాల బాలగంగాధరశర్మఘనపాఠీ,- కపిలేశ్వరపురం

బ్రహ్మశ్రీ దెందుకూరి అగ్నిహెూత్ర ఘనపాఠి,- విజయవాడ

బ్రహ్మశ్రీ విష్ణుభట్ల సుబ్రహ్మణ్యశాస్త్రి ఘనపాఠి,- ,సికింద్రాబాద్

బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి వేంకటనారాయణఘనపాఠి,- విజయవాడ

బ్రహ్మశ్రీ పరమేశ్వరదీక్షితర్,- చిదంబరమ్

బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాలకృష్ణశాస్త్రి, - రాజమహేంద్రి

బ్రహ్మశ్రీ డా॥ ఆర్. కృష్ణమూర్తిశాస్త్రి,- చెన్నై

శ్రీమాన్ డా॥ పి.రామానుజన్ స్వామి, - బెంగళూరు

శ్రీ.ఉ.వే. కొడిచర్ల పాండురంగాచార్యస్వామి,- హైదరాబాద్

'ఋగ్వేదరత్నం' ఉ.వే.శ్రీమాన్ కో.కాలమేఘ అయ్యంగార్‌స్వామి,- తిరుమోగూర్

బ్రహ్మశ్రీ ఆర్.వేంకటరామన్ - హైదరాబాద్

బ్రహ్మశ్రీ యస్. గురునాథ ఘనపాఠి, - చెన్నై

శ్రీమాన్ ఉ.వే.ప్ర. సందుగుల రాఘవాచార్య సలక్షణఘనపాఠి, -హైదరాబాద్

బ్రహ్మశ్రీ విజయరాఘవశాస్త్రి ఘనపాఠీ - తమిళనాడు

# కార్యక్రమ వివరములు

నవంబర్ 7.11.2018

శ్రీ చిన్న జీయర్ స్వామివారి తిరునక్షత్ర భవ్య పర్వము

జీయర్ పురస్కారం - 2018 , సభా సమయం 10 గం నుండి

సాయంత్రం - దివ్యదేశ ఆలయ మర్యాదలు , ఆచార్య వందన సమర్పణం

# గ్రంథావిష్కరణ

| | |
|---|---|
| నవంబర్ 8- 2018 | ఉత్తర రామాయణం (తెలుగు కావ్యం , ప్రథమ సంపుటం) |
| | పురాణ తత్త్వ దర్శనం |
| నవంబర్ 9, 2018 | నిత్య గ్రంథం, గీతభాష్య సారం |
| నవంబర్ 10, 2018 | శ్వేతాశ్వతరోపనిషత్, వైకుంఠగద్యం |
| నవంబర్-11, 2018 | శ్రీ స్వామివారి ఆరాధ్య దైవం శ్రీ కోదండ రామచంద్ర స్వామికి |
| | సహస్ర కలశాభిషేకం ఉ 8. 30 నిమిషాల నుండి |
| ప్రతిరోజు ఉదయం | 8 గం కు తీర్థ గోష్టి, , 10 గం నుండి గ్రంథావిష్కరణలు |
| సాయంత్రం | 5 గం నుండి శ్రీ విష్ణు సహస్ర నామస్తోత్ర పారాయణం |
| | సహస్ర దీపోత్సవం |

ఫోన్ 9553549971/72

CHINNAJEEYAR.GURU